**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.10-09-2020న గురువారం సాయంత్రం గం.05-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/48- విజయవాడ నగరములో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో భాగముగా బాటిల్స్ ను రీసైక్లింగ్ చేయుటకు నగరములో వివిధ ప్రాంతములలో రివర్స్ వెండింగ్ మెషీన్లు 10 నెం. ఏర్పాటు చేయుటకు గాను అవసరమగు మొత్తము రూ.82,00,000/- లను పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా స్వీకరించుటకు C.R.No.29, Dt.11-09-2019 ప్రకారము కౌన్సిల్ వారు ఆమోదించినారు.

పై తెలిపిన ఆమోదమును అనుసరించి పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారితో దశల వారి మొత్తము విడుదలతో MoU ను ది.20-01-2020న అగుట జరిగినది.

**రూ.82,00,000/-** కు గాను మెషీన్ల కొనుగోలుకు, వీటిని ఏర్పాటు చేయుటకు షెడ్లు మరియు ప్లాట్ ఫామ్స్, **4** సంవత్సరాల నిర్వహణ, పేపర్ రోల్స్ కొరకు అంచనాలు తయారు చేసి ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా **7** నెంబర్లు మెషీన్ల కొరకు టెండర్లు పిలుచుట జరిగినది. అందు **M/s. Bio-Crux India Pvt. Ltd., Pune** వారికి ఈ పనిని అప్పగించుట జరిగినది. కంపెనీ వారు మొదలు సమర్పించిన కొటేషను రేట్లకు మరియు అంచనా రేట్లలో వచ్చిన మార్పు ప్రకారము మెషీన్లను **10** నుండి **7** నెంబర్లకు తగ్గించుట జరిగినది.

ఈ విషయమును పవర్ గ్రిడ్ వారికి తెలియపరచగా, వారు మొదట తెలిపిన **రూ.82,00,000/-** ను కాక కేవలము మెషీన్ల కొనుగోలుకు మరియు నిర్వహణకు అగు ఖర్చు అనగా **రూ.49.00** లక్షలకు విడుదలకు మాత్రమే లేఖ ది:**14-05-2020** ద్వారా అంగీకారము తెలిపి విజయవాడ నగరపాలక సంస్థ వారి అంగీకారము కోరియున్నారు.

దీనికి అనుగుణముగా కావలసిన మొత్తమును ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| S.No | Description | Amount in Rs. | Funding Source |
|---|---|---|---|
| a | Supply, Transportation, Delivery and Installation of Reverse Vending Machines – 7 Nos | 31,15,000.00 | CSR funding from Power Grid Corporation |
| b | Operation and Maintenance for 5 years including 1 year warranty period | 17,85,000.00 | |
| c | GST @ 18% on procurement of machines (Sl.No.1) | 5,60,700.00 | |
| | **Sub-Total 1** | **54,60,700.00** | |
| d | Construction of shed and Platform | 2,45,000.00 | VMC General funds |
| e | Supply of manpower towards maintenance and paper rolls | 17,57,325.00 | |
| f | Statutory provisions | 6,60,975.00 | |
| | **Sub-Total 2** | **26,63,300.00** | |
| | **Grand Total** | **81,24,000.00** | |

పై పట్టిక ప్రకారము **(a), (b) & (c)** కు అగు ఖర్చు రూ.**54,60,700.00** ను **CSR** నిధుల నుండి మరియు **(d), (e) & (f)** కు రూ.**26,63,300.00** ను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి స్వీకరించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

**(**Rc.ACP-PMU/132694/2019-01**)**

2/49- విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.03-07-2014న ప్రజా ప్రతినిధులచే ఏర్పాటు చేయబడిన కౌన్సిల్ ది.02-07-2019తో 5 సంవత్సరముల కాలపరిమితి ముగిసినందున, ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.204 of MA&UD (G) Dept., dt.02-07-2019 నందు నగరపాలక సంస్థ కౌన్సిల్ మరియు స్థాయీ సంఘములకు సంబంధించిన విధులను నిర్వర్తించుటకుగాను కృష్ణా జిల్లా, కలెక్టర్ గారిని విజయవాడ నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా ది.03-07-2019 నుండి 6 నెలలు లేదా కొత్తగా ఎన్నిక కాబడిన మెంబర్స్ ఆఫీసులో చేరేవరకు, ఏది ముందుగా జరిగితే దానికి లోబడి విధులను నిర్వర్తించుటకుగాను ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

ది.02-01-2020తో పై తెలియజేయబడిన 6 నెలల కాలము పూర్తి అయినందున ది.03-01-2020 నుండి ప్రత్యేక అధికారి పాలనా కాలమును తదుపరి 6 నెలలకు పొడిగించుచూ గవర్నమెంట్ వారు G.O.Ms.No.50 MA&UD (G) Dept., dt.11-01-2020 ద్వారా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు పై తెలిపిన 6 నెలల కాలము పూర్తి అయినందున ది.03-07-2020 నుండి ప్రత్యేక అధికారి పాలనా కాలమును తదుపరి 6 నెలలకు పొడిగించుచూ గవర్నమెంట్ వారు G.O.Ms.No.159 MA&UD (G) Dept., dt.06-08-2020 ద్వారా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు పైన తెలుపబడిన G.O. ను సమాచారము మరియు **రికార్డు చేయు నిమిత్తము** కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.M2-121187/2019)

3/50- శ్రీ కొండా రాజేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ కృష్ణా అర్బన్ యూనియన్ విజయవాడ వారు తమ లేఖలో గత 30 సంవత్సరములుగా ప్రముఖ ఎడిటర్ గాను సాంస్కృతిక చారిత్రక పునర్జీవన కార్యక్రమములలో వారి అపారమైన సేవలను అందించి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే సుప్రసిద్ధుడైన వ్యక్తిగా పేరు పొంది ఇటీవల అక్టోబర్ 2019 లో దివంగతులైన శ్రీ చక్రవర్తుల రాఘవాచారి గారి గౌరవార్థం మరియు సంస్మరణార్థం ఏదైనా పార్కుకు వారి పేరు పెట్టవలసినదిగా కోరియున్నారు.

కావున అజిత్ సింగ్ నగర్ లో గల ప్లాట్ నెం.19B నందు అభివృద్ధి చేయుచున్న ఇంకను ఏ పేరు పెట్టని పార్కుకు "శ్రీ చక్రవర్తుల రాఘవాచారి నగరపాలక సంస్థ పార్కు" అని నామకరణం చేయుటకు తయారు చేసిన ప్రియాంబులు కౌన్సిల్ ఆమోదమునకు సమర్పించడమైనది.

(Rc.H1-103122/2020)

4/51- శ్రీమతి బొబ్బ లత, టి.జి.టి, TTWURJC(Girls), మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం నుండి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణా జిల్లా కు Spouse and Medical Category నిబంధనల మేరకు బదిలీ చేయమని కోరియున్నందున, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ మరియు నిరభ్యంతర సర్టిఫికేట్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 29 యస్.జి.టి పోస్ట్ లు ఖాళీగా ఉన్నందున సదరు శ్రీమతి బొబ్బ లత, టి.జి.టి, TTWURJC(Girls), మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్, ఆంధ్ర ప్రదేశ్ కు Spouse and Medical category నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-143219/2020)

5/52- శ్రీమతి జె.విజయ లక్ష్మి, యస్.జి.టి., యం.పి.పి. మోడల్ స్కూల్, దావాజీ గూడెం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా నుండి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ కు Spouse and Medical Category నిబంధనల మేరకు బదిలీ చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ మరియు నిరభ్యంతర సర్టిఫికేట్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 29 యస్.జి.టి పోస్ట్ లు ఖాళీగా ఉన్నందున సదరు శ్రీమతి జె. విజయ లక్ష్మి, యస్.జి.టి, యం.పి.పి.మోడల్ స్కూల్, దావాజీ గూడెం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కు Spouse and Medical category నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-114194/2020)

6/53- శ్రీమతి మాదు వరలక్ష్మి, ఎస్.ఎ (పి.ఎల్), మునిసిపల్ హై స్కూల్, బందరు కోట, మచిలీపట్నం నగరపాలక సంస్థ, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనల మేరకు బదిలీ చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 4 ఎస్.ఎ (పి.ఎల్), పోస్ట్ లు ఖాళీ ఉన్నందున సదరు శ్రీమతి మాదు వరలక్ష్మి, ఎస్.ఎ (పి.ఎల్), మునిసిపల్ హై స్కూల్, బందరు కోట, మచిలీపట్నం నగరపాలక సంస్థ, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-114127/2020)

7/54- శ్రీ కె.చంద్ర శేఖరబాబు, ఎస్.ఎ (పి.ఎల్), గాంధి మునిసిపల్ హై స్కూల్, గుడివాడ మునిసిపాలిటి, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనల మేరకు బదిలీ చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో 4ఎస్.ఎ (పి.ఎల్), పోస్ట్ లు ఖాళీ ఉన్నందున సదరు శ్రీ కె.చంద్ర శేఖర బాబు, ఎస్.ఎ (పి.ఎల్), గాంధి మునిసిపల్ హై స్కూల్, గుడివాడ మునిసిపాలిటి, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-114129/2020)

8/55- విజయవాడ నగరపాలక సంస్థ గౌరవ కౌన్సిల్ నందు ది.25-1-2019న జరిగిన కౌన్సిల్ సమావేశములో శ్రీ కవల శామ్యూల్ గారికి చర్చి కొరకు స్థలము కేటాయింపు విషయమై ప్రతిపాదించగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.430, ది.25-1-2019 నందు "పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కౌన్సిల్ నందు తీర్మానము చేసి యున్నారు.

అందుపై గతములో శ్రీ కవల శామ్యూల్ గారు గులాబితోట, బి.ఆర్.టి.ఎస్. రోడ్డు నకు దగ్గరలో హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ అను పేరు గల చర్చి నిర్వహించుచుండగా గులాబితోటలో గల కెనాల్ బండ్ (కాలువ హద్దు అంచులు) సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చేయుటకు గాను సదరు చర్చి విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా తొలగించబడినది. తదుపరి అధికారులు తనిఖీ చేసి హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ వారికి ప్రత్యామ్నాయ స్థల కేటాయింపుకు ప్రతిపాదన చేసియున్నారు.

డిస్నీల్యాండ్ సమీపములో H3 బ్లాకు నందు Bit "C" 116.00 చ.గజములు గల స్థలం కేటాయించుచూ స్థానికుల నుండి NOC సమర్పించవలసినదిగా కోరటమైనది. అయితే గతంలో అదే బ్లాకులో 2 స్థలములు Bit "A" & Bit "B" లు క్రీస్తు సంఘం వారికి మరియు పెనుయేలు ప్రార్ధన మందిరము వారికి కేటాయించినందు వలన అక్కడి నివాసితుల నుండి వచ్చిన అభ్యంతరముల దృష్ట్యా అర్జీదారునికి ప్రత్యామ్నాయముగా వేరే స్థలము అన్వేషించుట జరిగినది.

తదుపరి హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ ప్రార్ధనా మందిరము తరపున శ్రీ కవల శామ్యూల్ గారి అభ్యర్ధనపై వారికి వేరొక చోట అనగా వాంబే కాలని డిస్నీ ల్యాండ్ ప్రాంతములో బి బ్లాకు 116 చ.గజముల స్థలమును కేటాయింపు చేయవలసినదిగా కమీషనరు గారు ది.18-06-2019 తేది గల ఉత్తర్వుల యందు ఆదేశించియున్నారు.

కావున వాంబే కాలని B బ్లాకులో ప్లాటు నెం.312 మరియు 313 ల వద్ద 116.00 చ. గ స్థలమును శ్రీ కవల శామ్యూల్ గారికి హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ ప్రార్ధనా మందిరము చర్చి నిర్మాణము కొరకు స్థలము కేటాయింపు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(ఆర్.సి.జి4-153139/2009)

9/56- శ్రీ జి.వెంకటేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ (సోషల్), A.K.T.P. నగరపాలక ఉన్నత పాఠశాల, విజయవాడ నందు 2016 నుండి పని చేయుచున్నారు. వారి భార్య మరియు వృద్ధులైన తల్లితండ్రులు వారి యొక్క స్వగ్రామమైన గూడూరు మండలంలోని "కంకటాల" నందు నివసించుచున్నారని తెలియచేసినారు. వారి భార్య "Rheumatoid arthritis" తో గత 8 సంవత్సరాలుగా బాధ పడుచున్నారని మరియు వారి వృద్ధులైన తల్లితండ్రులు డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, సమస్యలతో తీవ్రముగా బాధపడుచున్నారని తెలిపినారు. తను వారి తల్లితండ్రులకు ఒక్కగానొక్క కుమారుడు అయినందున భార్య మరియు వృద్ధులైన తల్లితండ్రులను చూసుకోవలసిన బాధ్యత తనపై ఉన్నందున తనను మచిలీపట్టణం నగరపాలక సంస్థ లోని ఉన్నత పాఠశాలకు బదిలీ చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ ఈ కార్యాలయమునకు లేఖ సమర్పించి యున్నారు.

కావున శ్రీ జి.వెంకటేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ (సోషల్), వారి తల్లితండ్రుల బాగోగులు మరియు భార్య బాగోగులు మరియు ఆరోగ్య రక్షణ బాధ్యతలు నిర్వర్తించుచూ ఉద్యోగం చేసుకొనుటకు వీలుగా కృష్ణాజిల్లా మచిలీపట్నం నగరపాలక సంస్థకు బదిలీ చేయుటకు ఉత్తర్వులు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

కావున శ్రీ జి.వెంకటేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ (సోషల్), A.K.T.P. నగరపాలక ఉన్నత పాఠశాల, విజయవాడ వారిని విజయవాడ నగరపాలక సంస్థ నుండి మెడికల్ నిబంధనలకు అనుగుణముగా బదిలీ చేయుటకు సంబంధించి "No Objection Certificate" కోరియునారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి "No Objection Certificate" జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.K2-132241/2019 ENo.851159)

10/57- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 14 డివిజన్ నందు ఉన్న 20 MLD STP లో 2 ఎకరాల స్థలమును క్రిస్టియన్ శ్మశాన వాటికకు కేటాయించటమైనది. గతంలో అంచనా ప్రకారం "Construction of Compound Wall Building and leveling the ground with Quarry Rubbish to Dalit Burial Ground in Ramalingeswaranagar in 14th division." అను పనిని SC SP నిధులు నుండి రు.60 లక్షలుకు మంజూరు చేయబడినది. 4B కన్స్ట్రక్షన్ కి టెండర్ అప్పగించబడినది. అతను భవనం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేసివున్నాడు. ఈ నిర్మాణం నిమిత్తం పార్ట్ బిల్ PAO ఆఫీస్ కి తేది.29-03-2019న సమర్పించటమైనది. ఫండ్స్ లభ్యత లేనందున కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించబడలేదు. ఈ సంవత్సరం కూడా SCSP కింద బడ్జెట్ కేటాయించబడలేదని తెలిసింది. కాంట్రాక్టర్ బ్యాలెన్స్ పని చేయడానికి సుముఖంగా లేక వర్కు ని క్లోజ్ చేయమని 3.09.2020న రిక్వెస్ట్ చేసియున్నారు. క్లోజ్ చేసి మిగిలిన పనికి అంచనాలు తయారు చేయవలసి వున్నది.

ఇందు నిమిత్తము దళిత సంఘ పెద్దలు మరియు ప్రజాప్రతినిధుల కోరిక మేరకు, ఇంజనీరింగ్ అధికారులు తేది.16-07-2020 న స్థలమును పరిశీలించి, అంతర్గత సి.సి రోడ్లను మరియు స్థలమును గ్రావెల్ తో చదును చేయుట, మౌలిక వసతులు, నీరు మరియు మరుగుదొడ్ల నిర్మాణం, మరియు స్నానపు గదులు నిర్మించవలెనని కోరియున్నారు. మరియు కుర్మయ్యనగర్, ఇబ్రాయెల్ పేట, వుడ్ పేట్, బాడవపేట మరియు పరిసరాలలో 14 ప్రాంతాలలో శ్మశాన వాటికలు పూర్తిగా మృతదేహాలతో నిండి ఉన్నాయి మరియు ఇప్పుడు వచ్చే మృతదేహాలను పూడ్చుటకు చోటు లేదు, కొత్తగా వచ్చే మృతదేహాలను పాత సమాధుల పైన పూడ్చిపెడుతున్నారు మరియు ఇటీవలి కోవిడ్-19 పరిస్థితి కారణంగా, చుట్టుపక్కల ప్రజలు కూడా ఆ భూమిలో మృతదేహాలను ఖననం చేయకూడదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల ఆ భూమిలో మృతదేహాలను పూడ్చడం కష్టముగా యున్నది అని తెలియచేయుచున్నారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారి వారు పరిశీలించి త్వరగా అంచనాలు తయారు చేయవలసినదిగా అధికారులను అదేశించియున్నారు. కావున సదరు ఆదేశములను అనుసరించి. ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులుకెదురుగా చూపబడిన అంచనా విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారుచేసి కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

| S. No | Div no | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Providing Infrastructure facilities to Dalitha Christian Burial Ground at 20 MLD premises, Ramalingeswara Nagar in 15th Division. | 73.00 |
| | | Total | **73.00** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది. మరియు SCSP నిధులు కొరతగా ఉన్నందున 4B constructions వారు చేపట్టబడిన పనులను ముగింపు చేసి ఆ కాంట్రాక్టును క్లోజ్ చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

(Rc.EE3-115477/2020)

11/58- విజయవాడ నగరమును సుందరీకరణలో భాగముగా మరియు నగరపాలక సంస్థకు ఆదాయము చేకూర్చు దిశగా నగరములోని వివిధ ప్రాంతములలో రోడ్డు సంకేతాలు, యూనిపోల్స్, ఎల్ఇడి స్క్రీన్, ట్రాఫిక్ సంకేతాలు మరియు వీధి దీపాల ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయుటకు గాను M/s. AGX Retail Solutions, Gurgaon వారిచే DPR తయారు చేయించి వారి సూచనల మేరకు పనిని చేపట్టుటకు గాను RFP ని ప్యాకేజి వారిగా ది:27-07-2020 న ఆహ్వానించుట జరిగినది. (ప్యాకేజి వివరములు జత పరచడమైనది).

ఈ ప్రకటన ది:28-07-2020 న Hans India మరియు ఈనాడు వార్తా పత్రికలలో ప్రచురించబడినది. RFP సమర్పించుటకు చివరి తేది 18-08-2020 అయినది.

ఈ ప్రకటనలకు స్పందనగా ముగ్గురు (3) టెండరు దారులు అనగా M/s. Prakash Arts, Vijayawada (JV with M/s. Caryonz), Sree Adds, Signa OOH వారు పాల్గొనుట జరిగినది.

పిదప, వారి అర్హతను పరిశీలించి, విశ్లేషించగా అందున కేవలం M/s. Prakash Arts, Vijayawada వారు మాత్రమే అర్హత పొందియున్నారు. కావున ది: 03-09-2020 న M/s. Prakash Arts, Vijayawada వారి కోట్ తెరుచుట జరిగినది. అందు ప్యాకేజి వారీగా వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| S.No | Package | Display Area in Sq. ft | Investment in Rs. | Revenue Share in Rs. | Concession Period | Escalation |
|---|---|---|---|---|---|---|
| 1 | **1** | 7563.55 | 4.42 Cr. | 10,80,000/- | 9 Years 9 Months | 5% every year |
| 2 | **2** | 18744.37 | 6.35 Cr. | 18,00,000/- | 9 Years 9 Months | 5% every year |
| 3 | **3** | 8691.85 | 5.1 Cr. | 27,00,000/- | 9 Years 9 Months | 5% every year |

ఈ విషయమునంతయు RFP Evaluation Committee వారి ముందుంచగా వారు ఈ ప్రతిపాదనను కౌన్సిల్ ద్వారా ప్రభుత్వము వారి అనుమతి తీసికొనుటకు సూచించియున్నారు.

కావున పై విషయమునంతయు ప్రభుత్వమునకు సమర్పించుటకు ఆమోదము నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్ సి. సి.ఇ - 102993/2020)

12/59- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతం రెండు శానిటరీ సూపర్ వైజరు పోస్టులు మంజూరు కాబడి యున్నవి. సదరు రెండు పోస్టులు ప్రస్తుతం శ్రీ. పి. జయసూర్య మరియు శ్రీ యస్.వి.సుబ్బారావు పదవీ విరమణ వలన ఖాళీగా ఉన్నవి.

జి.ఓ.యం.యస్.నెం.780, ది.20-11-2008 ప్రకారం శానిటరీ సూపర్ వైజర్ పోస్టునకు దిగువ పేర్కొన్న అర్హతలు పేర్కొనియున్నారు.

1) రికగ్నైజ్డ్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండాలి.

2) శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రయినింగ్ కోర్స్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.

గతంలో హెల్త్ అసిస్టెంట్స్ ప్రమోషన్ ఇచ్చు సమయంలో పైన పేర్కొనిన జి.ఓ.యం.యస్.నెం.780, ది.20-11-2008ని అనుసరింపవచ్చని డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి లేఖ నెం.3937/2015/72, ది.14-07-2017 ప్రకారం క్లారిఫికేషన్ ఇచ్చియున్నారు. ఆ ప్రకారం జనవరి 2019న హెల్త్ అసిస్టెంట్స్ ప్రమోషన్ ఇచ్చియున్నారు. సదరు జి.ఓ. నందు శానిటరీ సూపర్ వైజరు ప్రమోషనకు సంబంధించి కూడా కావాల్సిన విద్యార్హతలు, భర్తీ విధానం తదితర విషయములు పేర్కొనియున్నందున ప్రస్తుతము శానిటరీ సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయుటకు పైన పేర్కొన్న జి.ఓ.యం.యస్.నెం.780, ది.20-11-2008ను అనుసరించవచ్చును.

| క్రమ సంఖ్య | పేరు & హోదా సర్వశ్రీ | పుట్టిన తేది | S.I గా చేరిన తేది | S.Rలో నమోదైన విద్యార్హతలు | కులము | రిమార్క్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | పి.వేణు గోపాలరావు (శానిటరీ ఇన్స్పెక్టర్) | 02-01-1964 | 01-04-1993 | ఇంటర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | ఎస్.సి | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హత కలిగి లేరు. |
| 2 | ఎస్.పాండు రంగరావు (శానిటరీ ఇన్స్పెక్టర్) | 13-04-1961 | 01-02-1994 | బి.యస్.సి & బి.కాం., శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | ఎస్.సి | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హతలు కలిగియున్నారు. |
| 3 | సలీం అహ్మద్ (శానిటరీ ఇన్స్పెక్టర్) | 14-06-1965 | 27-04-1995 | బి.యస్.సి., శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | ఓ.సి (ముస్లిం) | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హతలు కలిగియున్నారు. |
| 4 | ఆర్.ఓటేశ్వర రావు (శానిటరీ ఇన్స్పెక్టర్) | 15-05-1963 | 01-06-1995 | బి.యస్.సి., శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | బి.సి.డి (యాదవ) | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హతలు కలిగియున్నారు. |
| 5 | కే.ఏ రాజ్ కుమార్ (శానిటరీ ఇన్స్పెక్టర్) | 15-07-1962 | 09-04-1996 | యస్.యస్.సి., శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | యస్.సి. మాల | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హత కలిగి లేరు. |
| 6 | ఎం.రమేష్ బాబు | 10-06-1968 | 31-10-1996 | బి.యస్.సి., శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు | ఓ.సి | శానిటరీ సూపర్ వైజరకు కావలసిన విద్యార్హతలు కలిగియున్నారు. |

కాగా భర్తీ చేయవలసిన రెండు శానిటరీ సూపర్ వైజర్ పోస్టులకు అదనముగా పై జి.ఓ ప్రకారము విద్యార్హతలు గల వారిని కూడా పై పట్టిక నందు చూపడమైనది. పై పట్టిక ప్రకారము క్రమ సంఖ్య 2 మరియు 3లో గల శానిటరీ ఇన్స్పెక్టర్లను ప్రస్తుతము ఖాళీగా వున్న రెండు పోస్టుల నందు భర్తీ చేయవచ్చును. క్రమ సంఖ్య 4 మరియు 6లో గలవారిని అదనముగా చూపడమైనది. క్రమ సంఖ్య 1 మరియు 5లో గలవారు పై జి.ఓ ప్రకారము తగిన విద్యార్హత కలిగి లేరు.

శానిటరీ సూపర్ వైజర్ పోస్టులు కేవలం 2 మాత్రమే ఉన్నందున రోస్టర్ పాయింట్స్ మరియు రిజర్వేషనులు వర్తించవు.

కావున, శానిటరీ ఇన్స్పెక్టర్ల సీనియారిటి లిస్టు మరియు జి.ఓ.యం.యస్.నెం.780, ది.20-11-2008 ప్రకారం పైన పేర్కొనిన తగిన విద్యార్హత గల క్రమ సంఖ్య 2 మరియు 3 గార్లతో శానిటరీ సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-111434/2020)

13/60- శ్రీమతి ఎ.వి.బి.ఎల్.సురేఖ, PGT(M) APSWR Education Institution Society's School & Colleges, కుంటముక్కల, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు Medical Category నిబంధనల మేరకు, depute చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 63 SA(Maths) పోస్ట్ లు వున్నాయి. 2 పాఠశాలల లోని ఇద్దరు ఉపాధ్యాయులు State Academic Co-Ordinator గా C&DMA వారి కార్యాలయమునకు Depute చేయబడి ఉన్నారు. సదరు రెండు Vacant post ల లోని ఒక Vacancy ను శ్రీమతి ఎ.వి.బి.ఎల్.సురేఖ, PGT(M) గారికి Deputation పై విజయవాడ నగరపాలక సంస్థకు, Medical Category నిబంధనలకు అనుగుణంగా Depute చేయుటకు సంబంధించిన No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి No Objection Certificate జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.
(Rc.K2-111402/2020)

14/61- ది.15-07-2020 మరియు ది.17-07-2020వ తేది గల లేఖ నెం.RC.MAU.61-PLGOOTH/19-2020-PLG యందు కమీషనర్ APCRDA వారు విజయవాడ నగరము నందలి స్వరాజ్ మైదానము విస్తీర్ణం AC.20-00 ల యందు 125 అడుగుల ఎత్తుతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహమును మరియు పార్కును గ్రీన్ ల్యాండ్ స్కేప్ తో, సామాన్యులు వినియోగించుకొనుటకు వీలుగా వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయుటకు గాను ప్రభుత్వం వారు G.O.Rt.No.244 SW (CV.POA), తేది.07-07-2020 నందు ఉత్తర్వులు ఇచ్చినారని తెలియచేసినారు. మరియు పి.డబ్ల్యు.డి గ్రౌండ్/ స్వరాజ్ మైదానము యొక్క పేరును డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్వరాజ్ మైదానముగా మార్పుచేయుటకు ప్రతిపాదించినారు.

టౌన్ సర్వేయర్ వారి రిమార్కుల ప్రకారము పైన పేర్కొనబడిన స్వరాజ్ మైదానము రెవిన్యూ వార్డ్ నెం.10 , బ్లాక్ నెం.15, ఎన్.టి.ఎస్. నెం.418 నందు క్వార్టర్స్ మరియు కృష్ణవేణి పాలిటెక్నిక్ కాలేజీ విస్తీర్ణం – 15,554 చ.మీ.లు, ఎన్.టి.ఎస్. నెం.419 నందు న్యాయమూర్తుల క్వార్టర్స్ మరియు ఇతరుల క్వార్టర్స్ విస్తీర్ణం – 9978.80 చ.మీ.లు మరియు ఎన్.టి.ఎస్. నెం.420 నందు రైతు బజార్

విస్తీర్ణం – 8726.40 చ.మీ.లు, పి.డబ్లూ.డి.గ్రౌండ్స్ విస్తీర్ణం – 41733.20 చ.మీ.లు, స్టేట్ గెస్ట్ హౌస్ విస్తీర్ణం – 13111.81 చ.మీ.లు మొత్తం విస్తీర్ణం 89104.21 చ.మీ.లు ఎకర 22.01 సెంట్లు.

ఏదైనా విగ్రహమును పబ్లిక్ ఇంపార్టెన్స్ ప్లేసెస్ బహిరంగ స్థలముల యందు నెలకొల్పవలెనన్న ప్రభుత్వ ఉత్తర్వులు, తేది.18-02-2013 గల జి.ఓ.ఎస్.ఎస్.నెం.18 ట్రాన్స్ పోర్ట్, రోడ్స్ మరియు బిల్డింగ్స్ (రోడ్స్-1) డిపార్టుమెంటు ప్రకారము విగ్రహ కమిటి (STATUE COMMITTEE) జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యములో, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, ఎస్.ఈ (ఆర్&బి) స్థానిక సంస్థల మునిసిపల్ బాడీ యొక్క చైర్మన్, ఎస్.ఈ(పి.ఆర్), ఎస్.ఈ(ఏ.పి) ట్రాన్స్ కో మరియు ఈ.ఈ. (ఆర్&బి) సిఫారసుతో ప్రభుత్వము యొక్క ఆమోదమునకు పంపించవలసియున్నది.

కావున, స్వరాజ్ మైదానము యొక్క పేరును డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్వరాజ్ మైదానముగా మార్పుచేయుటకు మరియు పై స్థలము యందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహమును నెలకొల్పుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(RC.G2-114325/2020)

15/62- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సెక్షన్ ఎలక్ట్రికల్ విభాగముచే విజయవాడ నగరము నందలి స్ట్రీట్ లైటింగ్ నిర్వహణ చేపట్టుట జరుగుచున్నది. ఈ క్రమములో ది.18-01-2017 వ తేదీన CRDA కమీషనర్ వారి ఛాంబర్ నందు జరిగిన సమావేశం మినిట్స్ ప్రకారము రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం వరకు గల ఎయిర్ పోర్ట్ కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణ బాధ్యతలను విజయవాడ నగరపాలక సంస్థ టెండర్ల ప్రక్రియ నిర్వహించి కాంట్రాక్టు ఏజెన్సీల ద్వారా చేపట్టుట జరుగుచున్నది. ఈ ఎయిర్ పోర్ట్ కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణకు అగు ఖర్చును CRDA వారు నగరపాలక సంస్థకు జమచేయుట జరుగుచున్నది.

కానీ, 2019-20 మరియు 2020-2021 సంవత్సరముల నందు ఎయిర్ పోర్ట్ కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణకు అయిన మొత్తము రూ.44,55,246/- C.R.D.A వారు ఇప్పటివరకు నగరపాలక సంస్థకు జమచేసియుండలేదు. దీని ఫలితముగా సదరు కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణ చేపట్టిన ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఈ క్రమములో సదరు ఏజెన్సీలు వారి వారి బిల్లుల చెల్లింపుల కొరకు నగరపాలక సంస్థపై ఒత్తిడి చేయుట జరుగుచున్నది. సదరు ఏజెన్సీలకు ఎయిర్ పోర్ట్ కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణ నిమిత్తం చెల్లించవలసిన బిల్లుల మొత్తం అగ్రిమెంట్ ప్రకారం ఈ క్రింది విధముగా నున్నవి.

| వ. సం. | పని వివరములు | అంచనా మొత్తము (రూ. లలో ) | ఏజెన్సీ పేరు | ఏజెన్సీకు చెల్లించవలసిన మొత్తము (రూ. లలో ) | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | Operation and Maintenance of Airport corridor central Divider Lighting from Ramavarappadu ring road to Gannavaram Airport for a period of one year. (from 01-07-2018 to 30-06-2019) File No.Rc.E3-119686/2018 | 37,47,000.00 | M/s. Srinivasa Electricals., Hyd. | 11,91,728/- | రూ. 22,06,467/- లకు CRDA నిధుల నుండి పార్ట్ పేమెంట్ చేయడమైనది. |
| 2 | Annul maintenance of Airport corridor Central Divider Lighting from Gannavaram Airport Main gate to Ramavarappadu ring Junction for a period of one year.(from 01-08-2019 to 31-07-2020) File No.Rc.E3-116754/2019 | 34,48,000.00 | M/s. Chandra Electricals Pvt., Ltd., Visakhapatnam. | 32,63,518/- | పేమెంట్ చేయబడలేదు |
| | | | TOTAL - | 44,55,246/- | |

పై తెలుపబడిన రూ.44,55,246/- విడుదల కొరకు C.R.D.A వారితో అనేక పర్యాయములు ఉత్తరముల ద్వారా సంప్రదించిననూ నిధుల విడుదల జరగలేదు. ఈ పరిస్థితులలో ఎయిర్ పోర్ట్ కారిడార్ సెంట్రల్ లైటింగ్ నిర్వహణా బాధ్యతలను చేపట్టి పూర్తి చేసిన ఏజెన్సీలకు బిల్లులు చెల్లించుటకు అవసరమగు మొత్తము రూ.44,55,246/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.ఇ3-116754/2019)

16/63- విజయవాడ నగరపాలక సంస్థ 58వ డివిజన్ లోని ప్లాట్ నెం.1045, రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలు నందు 275, 276 వార్డు సచివాలయములకు కేటాయించడమైనది. సదరు కమ్యూనిటీ హాలును విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించు విధముగా 'వృద్ధాశ్రమము' (Oldage Home) గా మార్చుటకు నిర్ణయించినందున సదరు కమ్యూనిటీ హాలు నందు వున్న 275, 276 వార్డు సచివాలయములను దగ్గరలోని వేరొక ప్రాంగణములోనికి మార్పు చేయుట జరిగినది.

సదరు రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలు లీజు, ప్లాట్ నెం.1045, 58వ డివిజన్ లో వుండి 339 చ.గజములలో 3,050 చ.అడుగుల నేల అంతస్థుతో కలిగియున్నది.

కావున, రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలును 'వృద్ధాశ్రమము' (Oldage Home) గా మార్చుటకుగాను మరియు దానిని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుట కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(N4-142147/2018 – E.No.776890)

17/64- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు 500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. ఈ చెత్తను డోర్ టు డోర్ ద్వారా ఆటోలు, ట్రై సైకిల్ ద్వారా తీసుకొని చెత్తను ఆ వార్డుల యందు గల డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ట్రాన్స్ ఫర్ స్టేషన్ కు తరలించి మరల తరలించిన చెత్తను, బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా డంపింగ్ కు తరలించుట జరుగుచున్నది.

కావున ఈ చెత్త తరలింపు ప్రక్రియ పూర్తిగా వాహనముల ద్వారా తరలింపబడుచున్నది. ఈ ప్రక్రియ 24 గంటలు, 3 షిఫ్ట్ ల వారీగా జరుగుచున్నది. అందులో భాగంగా ఈ వాహనములకు తరచుగా మేజర్/మైనర్ రిపేర్లు అగుచున్నవి. వీటిలో అధికముగా మేజర్ రిపేర్లు అగుచున్నవి. ఆ విధముగా మేజర్ రిపేర్లు అవ్వబడిన వాహనములను రిపేర్ చేసిన యెడల నగరపాలక సంస్థకు అధిక భారం (ఖర్చు) అగుచున్నది. కమీషనర్ గారి ఆదేశాల మేరకు అధికముగా మేజర్ రిపేర్లు అయిన వాహనములను R.T.O గారి నుండే వాహనముల యొక్క పరిస్థితి తీసుకొనవలసినదిగా ఆదేశించినారు. విజయవాడ సుందరీకరణలో భాగముగా 25 వాహనాల యొక్క పనికిరానటువంటి విడి భాగాలతో 32 సెంటర్లు గల వివిధ రకాలైన స్క్రాప్ మెటీరియల్ తో బొమ్మలను తయారుచేసి విజయవాడ నగర పరిధిలో వివిధ ప్రదేశాలలో అమర్చబడినవి.

కావున పనికిరానటువంటి వాహనములు నిరుపయోగముగా ఉండుట వలన కమీషనర్ గారి ఆదేశాల మేరకు, సదరు వాహనములకు సంబంధించి వివరములను సదరు డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్, విజయవాడ వారిని పర్యవేక్షించి నివేదికను సమర్పించవలసినదిగా కోరుట జరిగినది. అందుపై సంబంధిత మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (vehicles), వి.యం.సి. ఆధ్వర్యములో ది.21-10-2019 న పర్యవేక్షించి, వాహనముల యొక్క స్థితి గతులను పరీక్షించి, వాహనములలో ఉన్నటువంటి స్పేర్ పార్ట్స్ ను స్క్రాప్ sculpture బొమ్మలకు అధిక భాగములో వినియోగించడం వలన, ఆ వాహనము యొక్క బరువు (ULW) నుండి 10% తగ్గించి (అధిక భాగములో వెహికల్ స్పేర్ పార్ట్స్ ను వినియోగించినందుకు) ఆ వాహనములను పనికిరానటువంటి వాహనములుగా నిర్ధారించి, ప్రస్తుతము మార్కెట్ లో ఉన్న పాత ఐరన్ రేటు కేజీకి రూ.15/- గా ఆక్షన్ వేయుటకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, లెటర్ ద్వారా ఈ క్రింది విధముగా తెలియజేసినారు.

| Sl. No | Vehicle No. | Type | Vehicle Class | Un Leaded weight (ULW) as per RC Book | Deduction of 10% on ULW | Net Weight in Kgs | upset value fixed per Kg Rs.15/- |
|---|---|---|---|---|---|---|---|
| 1 | AP 16TC 0172 | Auto | 3 WGV | 665 | 67 | 599 | 8978 |
| 2 | AP 16 TC 0160 | Auto | 3 WGV | 670 | 67 | 603 | 9045 |
| 3 | AP 16TC 6200 | Auto | 3 WGV | 470 | 47 | 423 | 6345 |
| 4 | AP 16 BL 9181 | JCB | JCB | 7500 | 750 | 6750 | 101250 |
| 5 | AP 16TB 5053 | Dumper Placer | MGV | 4720 | 472 | 4248 | 63720 |
| 6 | AP 16 TB 3785 | Auto | 3 WGV | 660 | 66 | 594 | 8910 |
| 7 | AP 16 TC 0156 | Auto | 3 WGV | 685 | 69 | 617 | 9248 |
| 8 | AP 16TB 5050 | Dumper Placer | MGV | 4730 | 473 | 4257 | 63855 |
| 9 | AP 16 TB 1772 | Dumper Placer | MGV | 3200 | 320 | 2880 | 43200 |
| 10 | AP 16TC 0793 | Auto | 3 WGV | 990 | 99 | 891 | 13365 |
| 11 | AP 16 TB 1775 | Dumper Placer | MGV | 3200 | 320 | 2880 | 43200 |
| 12 | AP 16TC 6202 | Auto | 3 WGV | 470 | 47 | 423 | 6345 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | AP 16TC 6203 | Auto | 3 WGV | 435 | 44 | 392 | 5873 |
| 14 | AP 16TC 0772 | Auto | 3 WGV | 665 | 67 | 599 | 8978 |
| 15 | AP 16TC 6198 | Auto | 3 WGV | 480 | 48 | 432 | 6480 |
| 16 | AP 16TB 5056 | Dumper Placer | MGV | 4765 | 477 | 4289 | 64328 |
| 17 | AP 16TB 1782 | Dumper Placer | MGV | 3200 | 320 | 2880 | 43200 |
| 18 | AP 16TB 5048 | Dumper Placer | MGV | 4765 | 477 | 4289 | 64328 |
| 19 | AP 16TB 5401 | Dumper Placer | MGV | 5015 | 502 | 4514 | 67703 |
| 20 | AP 16 TB 1768 | Dumper Placer | MGV | 3200 | 320 | 2880 | 43200 |
| 21 | AP 16TB 5054 | Dumper Placer | MGV | 4740 | 474 | 4266 | 63990 |
| 22 | AP 16TB 5057 | Dumper Placer | MGV | 4775 | 478 | 4298 | 64463 |
| 23 | AP 16 TB 3786 | Auto | 3 WGV | 750 | 75 | 675 | 10125 |
| 24 | AP 16 TB 3784 | Auto | 3 WGV | 760 | 76 | 684 | 10260 |
| 25 | AP 16TB 5421 | Dumper Placer | MGV | 5030 | 503 | 4527 | 67905 |
| Total | | | | 66540 | 6654 | 59886 | 898290 |

సదరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, విజయవాడ వారు ఇచ్చిన నివేదిక ఆధారముగా పైన పేర్కొనబడినటువంటి 25 వాహనముల యొక్క మొత్తము బరువు 66,540 కేజీలకు, వీటిలో అధికముగా విడి భాగాలను స్క్రాప్ sculpture బొమ్మలకు అధిక భాగములో వినియోగించడం వలన ప్రతి యొక్క వాహనము బరువులో 10% తీసివేసి వాహనముల యొక్క మొత్తము బరువు 59,886 కేజీలుగా (అనగా 66,540-6,654) నిర్ధారించి, పనికిరానటువంటి స్క్రాప్ క్రింద కేజికి రూ.15/- చొప్పున ఆక్షన్ ద్వారా వేలము వెయ్యవలసినదిగా తెలియజేసినారు.

కావున సదరు వెహికల్ ఇన్స్పెక్టర్ నివేదిక ఆధారముగా MSTC(Metal Scrap Trade Corporation, Govt. of India Enterprises), విజయవాడ వారిని సంప్రదించగా వారు పాత ఇనుము యొక్క రేటు కేజికి రూ.15/- నుండి 18/- వరకు ఉన్నదని లెటర్ రూపములో తెలియజేసినారు. సదరు MSTC వారు ఇచ్చిన లెటర్ ప్రకారముగా కేజికి అధిక ధర రూ.18/- ఉన్నందున పైన పేర్కొనబడిన 25 వాహనములకు మొత్తము బరువు 59,886 కేజీలకు గాను ప్రతి ఒక్క కేజికి రూ.18/- చొప్పున మొత్తము విలువ రూ.10,77,948/- ప్రకారముగా MSTC ద్వారా ఆన్ లైన్ లో ది.27-11-2019 న ఆక్షన్ జరపగా కార్పోరేషన్ వారి యొక్క విలువ రూ.10,77,948/- గాను M/s. JD TRADERS, విజయవాడ రూ.18,56,466/- (రూ.7,78,518/- లు) అధికముగా వారు కోట్ చేసినారు. కావున పైన పేర్కొనబడిన పనికిరానటువంటి 25 వాహనములను కార్పోరేషన్ వారి యొక్క విలువ రూ.10,77,948/- గాను M/s.JD TRADERS, విజయవాడ వారు రూ.18,56,466/- (రూ.7,78,518/- లు) అధికముగా కోట్ చేసినారు. కావున పనికిరానటువంటి 25 వాహనముల యొక్క స్క్రాప్ మొత్తము 59,886 కేజీలు M/s. JD TRADERS, విజయవాడ వారికి ఇచ్చుటకు సదరు కౌన్సిల్ వారు CR.No-88, తేది: 21-12-2019 ఆమోదించినారు.

సదరు M/s. J.D.Traders వారు బిడ్ అమౌంట్ మొత్తము రూ.18,56,466/- లు కార్పోరేషన్ ఎకౌంటు నందు జమచేసినారు. కావున కౌన్సిల్ వారి ఆమోదముతో డిస్పోజల్ కమిటి ఆధ్వర్యంలో సదరు 25 వాహనములు పూర్తిగా నిష్క్రమణ చేసి సదరు వాహనముల యొక్క మొత్తమును ఎక్సెల్ ప్లాంట్ లో ఉన్న వేబ్రిడ్జి నందు బరువు వేసి డిస్పోసల్ కమిటి ఆధ్వర్యంలో ఈ క్రింది తెలిపిన విధముగా స్క్రాప్ ను ఇవ్వడం జరిగినది.

| As per Auctioned Quantity | Issued Date | | Total Weight issued in Kgs. | Name of the Bidder |
|---|---|---|---|---|
| 59886 Kgs. (1 Lot) 25 Nos. Vehicles | 10.02.2020 | 1st Spell | 29,690 Kgs | M/s. J.D. Traders, Vijayawada. |
| | 17.02.2020 | 2nd Spell | 8,895 Kgs | |
| | 30.06.2020 | 3rd Spell | 2,865 Kgs | |
| | 01.07.2020 | 4th Spell | 3,069 Kgs | |
| | Total Quantity Issued | | 44,519 Kgs | Balance Quantity in Kgs 15,367 Kgs to be issued to bidder. |

కావున పైన పేర్కొనబడిన విధముగా 25 వాహనముల యొక్క స్క్రాప్ 59,886 కేజిలకు గాను 44,519 కేజీలు సదరు బిడ్డర్ M/s. J.D.Traders వారికి ఇచ్చియున్నాము. ఇంకను 15,367 కేజీలు ఇవ్వవలసియున్నది. R.T.O వారు ఇచ్చిన ఈ 25 వాహనముల యొక్క బరువు 59,886 కేజీలకు బదులుగా 44,519 కేజీలు మాత్రమే వచ్చియున్నది. వీటిలో ఎక్కువ భాగము తుప్పుపట్టడం వలన మరియు ఎక్కువ విడిభాగములు ఆటో స్క్రాప్ స్కల్ప్చర్స్ కు వినియోగించడం వలన బరువు తగ్గిపోయినది.

M/s. J.D.Traders వారు 25 వాహనముల యొక్క స్క్రాప్ ఇంకను రావలసిన 15,367 కేజీలకు గాను చెల్లించిన మొత్తము నుండి సరిపడ నగదును తిరిగి చెల్లించవలసినదిగా కోరియున్నారు.

కావున 25 వాహనముల యొక్క స్క్రాప్ నిమిత్తము సదరు M/s. J.D.Traders వారికి పైన పేర్కొనబడిన విధముగా 15,367 కేజీలకు నగదు రూపంలో కేజికి రూ.31/- చొప్పున మరియు జి.ఎస్.టి. 18%తో కలిపి మొత్తము రూ.5,62,125/- (15,367 కేజీలు X రూ.31/- = రూ.4,76,377/- మరియు జి.ఎస్.టి@18% = రూ.85,748/-) M/s. J.D.Traders వారికి చెల్లించుటకు వ్రాసిన ప్రియంబుల్ ను ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.V1-143972/16)

18/65- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో వున్న దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంను ఆధునిక హంగులతో తీర్చిదిద్ది సౌకర్యములను మెరుగుపరచుటకు గాను 123.00 లక్షలు సదరు స్టేడియంలో సింథటిక్ కోర్ట్, సీలింగ్ మరియు జిమ్ భవనమును అభివృద్ధి చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరచుట కొరకు కేటాయించిన 50.00 కోట్ల నిధుల నుండి హెడ్ ఆఫ్ అక్కౌంట్ : 2217-05-191-11-07-310-319 నందు మంజూరు అయినది. పైన తెలిపిన పనులు నిర్మాణ దశలో వున్నవి.

సదరు స్టేడియము నందు వున్న వుడెన్ ఫ్లోరింగ్ పూర్తిగా పాడైపోయి వుండుట వలన క్రీడాకారులు ఆడుకొనుటకు చాలా అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తము కృష్ణా జిల్లా కలెక్టర్ గారు, ఎగ్జిక్యూటివ్ అధికారి వారు సదరు స్టేడియం పరిశీలన చేయడం జరిగినది. మరియు సదరు స్టేడియంలో క్రీడా సౌకర్యము అభివృద్ధి చేయడంలో భాగంగా సదరు స్టేడియం వుడెన్ ఫ్లోరింగ్, బ్యాడ్మింటన్ నెట్ పోస్ట్స్, LED P6 VIideo wall స్కోర్ బోర్డ్స్, జిమ్ పరికరాలు, సిట్టింగ్ గాలరీలలో వినీల్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారుచేయవలసినదిగా అధికారులను ఆదేశించియున్నారు. కావున సదరు ఆదేశములను అనుసరించి ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులుకెదురుగా చూపబడిన అంచనా విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారుచేసి కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

| S. No. | Div. No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 17 | Providing Wooden flooring, Sandwich glass windows, Movable Badminton Net Posts with Tournament Quality Nets, LED P6 video wall for Score boards,Gym equipment, Paintings and Vinyl flooring to Seating galleries etc., in DRRMC Stadium. | 120.00 |
| | | Total | **120.00** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE-III-115637/2020)

19/66- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 2017-2020 సంవత్సరమునకు అమృత్ నిధులతో పార్కులను అభివృద్ధి పరచు నిమిత్తము రూ.266.00 లక్షలు **G.O Ms.No.464 MA & UD, UBS Department. Dt.27-12-2017 ద్వారా GoI వారి నిధులు – రూ.65.00 లక్షలు, GoAP వారి నిధులు – రూ.26.00 లక్షలు మరియు విజయవాడ నగరపాలక సంస్థ నిధులు రూ.175.00 లక్షలతో మంజూరు చేయటమైనది.** ఇందు నిమిత్తము "APIIC కాలనీ పార్క్, KEEP WELL పార్క్, NELSON - MANDELA పార్క్ మరియు URMILA SUBBARAO పార్క్ లలో హార్డ్ స్కాప్ వర్క్ తో అభివృద్ధి పరచుటకు అంచనా విలువ రూ.117.00 లక్షలతో APUGBC సంస్థ టెండర్లు పిలిచినారు.

తదుపరి పార్క్ లలో పనిని చేయుటకు కాంట్రాక్టర్ Sri M.S. Manikyala Rao నకు విజయవాడ నగరపాలక సంస్థ వారు వర్క్ ఆర్డర్ ఇచ్చిసదరు పనిని చేయుటకు APUGBC సంస్థ వారి లెటర్ నెం. APUG-15/1/2018-TECH SEC-APUGBC/2018-19, ది.03-10-2018 ద్వారా తెలియపరచటమైనది. సదరు పనిని చేయుచున్నపుడు అప్పటి 2వ డివిజన్ గౌ. కార్పోరేటర్ గారు, అప్పటి కమీషనర్ గారిని APIIC కాలనీ పార్క్ నకు సంబంధించిన నిధులతో అదే డివిజన్ లో ఉన్న కనకదుర్గ కాలనీ పార్క్ ను అభివృద్ధి చేయయవలసినదిగా వ్రాతపూర్వకముగా కోరినారు.

సదరు గౌII కార్పోరేటర్ గారి కోరిక మేరకు అప్పటి కమీషనర్ గారు APIIC కాలనీ పార్క్ నకు సంబంధించిన నిధులతో కనకదుర్గ కాలనీ పార్కు అభివృద్ధి పనులను అదే కాంట్రాక్టర్ తో చేపట్టుటకు అనుమతించటమైనది. కమీషనర్ గారి ఉత్తర్వులను అనుసరించి కనకదుర్గ కాలనీ పార్కు అభివృద్ధి పనులను రూ.14,03,614/-తో అదే కాంట్రాక్టర్ చేపట్టటమైనది.

కానీ అమృత్ పథకం గైడ్ లైన్స్ ప్రకారము కనకదుర్గ కాలనీ పార్క్ కు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లు కాంట్రాక్టర్ కు చెల్లించుటకు ఆడిట్ వారు అభ్యంతరము తెలిపినారు. సదరు చేపట్టబడిన పనికి సంబంధించిన బిల్లు మొత్తము రూ.14,03,614/- లను విజయవాడ నగరపాలక సంస్థ అమృత్ పథకం యొక్క భాగస్వామ్య నిధులు అనగా **రూ.175.00 లక్షల** నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.APUG-15/1/2018-TECH SEC-APUGBC)

20/67- Read the G.O.Ms.No:279 M.A. & U.D.Department dt.31.12.2015, in which the Government has issued Operational Guidelines for shifting from Manpower outsourcing (Workers) to work outsourcing system for effective implementation of Solid Waste Management in a systematic manner with reference to source segregation, collection and transportation of Solid Waste in supersession of all Government Orders, Circulars Instructions issued previously on entrustment of workers and outsourcing maintenance of sanitation in the ULBs.

Also read the Circulars Roc.No: 13709/2015-M3, dt.24-09-2019 and dt.07-11-2019, in which the Commissioner and Director of Municipal Administration has issued instructions to entrust the Sanitation Workers attendance and Wages Management Services to Town Level Federation on payment of 0.50% Service Charges, where the Service Providers engaged under G.O.Ms.No.279 MA & UD Department, dt.31.12.2015 have been withdrawn their services in the ULBs.

The Council approved the office proposal to re-organize the existing DWCUA/CMEY Groups into activity based male/female SHGs to overcome the problems in engaging DWCUA/CMEY workers in place of ill health or crossing 60 years of age, prompt payment of wages and other issues vide Council Resolution No: 18, dt.22.06.2020. The said Council Resolution could not be materialized due to various reasons and technical issues.

Further, considering the problems being faced by the DWUCA/CMEY workers, it is proposed to entrust the payment of wages to the DWUCA/CMEY workers working in various sections in Vijayawada Municipal Corporation to the TLFs among the following registered TLFs on payment of Service Charges @ 1% on the invoice amount. Since 5% contractor premium will be generally kept in tenders.

| *Sl.No.* | *Name of the TLF* | *Registered/ Not Registered* |
|---|---|---|
| 1 | Velugu TLF | Registered |
| 2 | Ujwala TLF | Registered |
| 3 | Greater TLF | Registered |

| | | |
|---|---|---|
| 4 | Amaravathi TLF | Registered |
| 5 | Indrakeeladri TLF | Registered |
| 6 | Krishnalanka TLF | Registered |
| 7 | Patamata TLF | Registered |
| 8 | Subhodaya TLF | Registered |
| 9 | Victory TLF | Registered |
| 10 | Vijayawada West TLF | Registered |

Therefore, read the office proposal to entrust the payment of wages to the DWCUA/CMEY workers working in various sections in Vijayawada Municipal Corporation to the TLFs on payment of Service Charges @ 1% on the invoice amount.

(Rc.U1-138473/2019)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

ఎజెండా
11/58వ అంశమునకు అనుబంధం:

DEVELOPMENT OF ROAD SIGNAGE AND DISPLAY DEVICE INFRASTRUCTURE (PACKAGE WISE) IN VIJAYAWADA CITY ON BOMT BASIS | VMC

## APPENDIX I

Display Devices Area Detail of Road Signage, Unipole, Led Screen, Traffic Signal & Street Light display boards

| Display Devices Area Details of Road Signages and Other Elements - Package 1 | | | | | | | | No. of Elements | | | | Display Device area | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Sl.No | Elements | Display device panel dimension (width)in m | Display device panel dimension (length) in m | Display device area on each side approx in Sq.Mt | Display device area in Sq.ft/ each unit | Display device area in Sq.Mtr/ each unit | Total display device area in Sq.Mtr | Gollapudi Bypass Road | KT Road | Durga Temple Road | Quantity of elements | Total display device area in Sq.ft approx. | Total display device area in Sq.M approx. |
| 1 | Street Light Display Board | 0.91 | 1.8 | 1.64 | 35.31 | 3.28 | As approved by VMC | 15 | 34 | 39 | 88 | 3107.28 | 288.64 |
| 2 | Gantry | 1.5 | 3 | 4.5 | 96.88 | 9 | As approved by VMC | 2 | 2 | 0 | 4 | 387.52 | 36 |
| 3 | Unipole | 4.2 | 3 | 12.6 | 271.25 | 25.2 | As approved by VMC | 8 | 0 | 7 | 15 | 4068.75 | 378. |
| 4 | Signage | | | | | | | | | | 0 | 0 | 0 |
| 4a | Street/Road Name Signage | | | | | | | 5 | 52 | 11 | 68 | 0 | 0 |
| 4b | Road Name Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4c | Secondary Wayfinding Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4d | Primary Wayfinding Signage | | | | | | | 1 | 2 | 1 | 4 | 0 | 0 |
| 4e | Identification Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4f | Statutory, Mandatory & Facility | | | | | | | 80 | 140 | 40 | 260 | 0 | 0 |
| 5 | Led Screen | 3 | 4.2 | 12.6 | 135.63 | 12.6 | As approved by VMC | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 6 | Traffic Signal | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| | Total: | | | | | | | 111 | 230 | 98 | 439 | 7563.55 | 702.64 |

*Note : VMC reserves the right to change the location of elements in serial no.4 to any other road in VMC limits & location of other elements within the same road.*

| Display Devices Area Details of Road Signages and Other Elements - Package 2 | | | | | | | | No. of Elements | | | | Display Device area | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Sl.No | Elements | Display device panel dimension (width)in m | Display device panel dimension (length) in m | Display device area on each side approx in Sq.Mt | Display device area in Sq.ft/ each unit | Display device area in Sq.Mtr/ each unit | Total display device area in Sq.Mtr | Eluru Road | Samba murthy Road | Nunna Road | Quantity of elements | Total display device area in Sq.ft approx. | Total display device area in Sq.M approx. |
| 1 | Street Light Display Board | 0.91 | 1.8 | 1.64 | 35.31 | 3.28 | As approved by VMC | 177 | 35 | 109 | 321 | 11334.51 | 1052.88 |
| 2 | Gantry | 1.5 | 3 | 4.5 | 96.88 | 9 | As approved by VMC | 2 | 0 | 2 | 4 | 387.52 | 36 |
| 3 | Unipole | 4.2 | 3 | 12.6 | 271.25 | 25.2 | As approved by VMC | 8 | 9 | 9 | 26 | 7052.5 | 655.2 |
| 4 | Signage | | | | | | | | | | 0 | 0 | 0 |
| 4a | Street/Road Name Signage | | | | | | | 75 | 15 | 15 | 105 | 0 | 0 |
| 4b | Road Name Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4c | Secondary Wayfinding Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4d | Primary Wayfinding Signage | | | | | | | 2 | 0 | 0 | 2 | 0 | 0 |
| 4e | Identification Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4f | Statutory, Mandatory & Facility | | | | | | | 250 | 50 | 100 | 400 | 0 | 0 |
| 5 | Led Screen | 3 | 4.2 | 12.6 | 135.63 | 12.6 | As approved by VMC | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 6 | Traffic Signal | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| | Total: | | | | | | | 514 | 109 | 235 | 858 | 18774.53 | 1744.08 |

*Note : VMC reserves the right to change the location of elements in serial no.4 to any other road in VMC limits & location of other elements within the same road.*

| Display Devices Area Details of Road Signages and Other Elements - Package 3 | | | | | | | | No. of Elements | | | | Display Device area | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Sl.No | Elements | Display device panel dimension (width)in m | Display device panel dimension (length) in m | Display device area on each side approx in Sq.Mt | Display device area in Sq.ft/ each unit | Display device area in Sq.Mtr/ each unit | Total display device area in Sq.Mtr | MG Road | Christurajapuram Road | Nirmala Convent Road | Quantity of elements | Total display device area in Sq.ft approx. | Total display device area in Sq.M approx. |
| 1 | Street Light Display Board | 0.91 | 1.8 | 1.64 | 35.31 | 3.28 | As approved by VMC | 137 | 0 | 6 | 143 | 5049.33 | 468.04 |
| 2 | Gantry | 1.5 | 3 | 4.5 | 96.88 | 9 | As approved by VMC | 4 | 0 | 0 | 4 | 387.52 | 36 |
| 3 | Unipole | 4.2 | 3 | 12.6 | 271.25 | 25.2 | As approved by VMC | 12 | 0 | 0 | 12 | 3255 | 302.4 |
| 4 | Signage | | | | | | | | | | 0 | 0 | 0 |
| 4a | Street/Road Name Signage | | | | | | | 75 | 19 | 2 | 96 | 0 | 0 |
| 4b | Road Name Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4c | Secondary Wayfinding Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4d | Primary Wayfinding Signage | | | | | | | 3 | 0 | 0 | 3 | 0 | 0 |
| 4e | Identification Signage | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4f | Statutory, Mandatory & Facility | | | | | | | 300 | 150 | 15 | 465 | 0 | 0 |
| 5 | Led Screen | 3 | 4.2 | 12.6 | 135.63 | 12.6 | As approved by VMC | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 6 | Traffic Signal | | | | | | | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| | Total: | | | | | | | 531 | 169 | 23 | 723 | 8691.85 | 807.44 |

*Note : VMC reserves the right to change the location of elements in serial no.4 to any other road in VMC limits & location of other elements within the same road.*

**(Specifications and Drawings of Road Signage's, Unipole, LED Screen, Traffic Signal and Street Light display board items mentioned above shall be as indicated in Appendix-II and Appendix-III)**

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.10-09-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-09-2020 గురువారం సాయంత్రం గం.05-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.10-09-2020 గురువారం సాయంత్రం గం.05-00 లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/48 | ఆమోదించడమైనది. |
| 2/49 | రికార్డు చేయడమైనది. |
| 3/50 | ఆమోదించడమైనది. |
| 4/51 | ఆమోదించడమైనది. |
| 5/52 | ఆమోదించడమైనది. |
| 6/53 | ఆమోదించడమైనది. |
| 7/54 | ఆమోదించడమైనది. |
| 8/55 | ఆమోదించడమైనది. |
| 9/56 | ఆమోదించడమైనది. |
| 10/57 | ఆమోదించడమైనది. |
| 11/58 | ఆమోదించడమైనది. |
| 12/59 | ఆమోదించడమైనది. |
| 13/60 | ఆమోదించడమైనది. |
| 14/61 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 15/62 | ఆమోదిస్తూ, జనరల్ ఫండ్ నుండి చెల్లింపు చేసిన మొత్తమును రీయింబర్సుమెంటు చేయుటకు గవర్నమెంట్ వారికి లేఖ వ్రాయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 16/63 | ఆమోదించడమైనది. |
| 17/64 | ఆమోదించడమైనది. |
| 18/65 | ఆమోదించడమైనది. |
| 19/66 | ఆమోదించడమైనది. |
| 20/67 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,

ప్రత్యేక అధికారి,

నగరపాలక సంస్థ, విజయవాడ

మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.